ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
సిద్దిపేట 5
శనివారం 6 జనవరి 2024

నేడు ఆంధ్రజ్యోతి, ఏబీఎన్ ఆధ్వర్యంలో

ముత్యాల ముగ్గుల పోటీలు

సిద్దిపేట టౌన్, జనవరి 5: సంక్రాంతి పండుగ పురస్కరించుకుని 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ నిర్వహిస్తున్న కెనరా బ్యాంకు ముత్యాల ముగ్గుల పోటీలు.. పవర్డ్‌బై ఎయిమ్స్ విద్యాసంస్థలు, బెంగళూరు.. రియల్ పార్ట్‌నర్ స్వర్గసీమ సుకేతన ఆధ్వర్యంలో శనివారం జరుగుతాయి. ఈ మేరకు సిద్దిపేట పట్టణంలోని సహస్ర పాఠశాల వేదికగా ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ముగ్గుల పోటీలు కొనసాగుతాయి. విజేతగా నిలిచిన మహిళలు, యువతులకు మొదటి బహుమతి రూ.6వేలు, రెండవ బహుమతి రూ. 4వేలు, మూడవ బహుమతి రూ. 3వేలు, ఇద్దరికి కన్సోలేషన్ బహుమతులు, పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకూ ఆకర్షణీయమైన బహుమతులు అందించనున్నారు. ఆసక్తి గల వారు నేరుగా వచ్చి పాల్గొనవచ్చు.





విద్యుద్దీపాల వెలుగులో కొమురవెల్లి ఆలయం

రేపే కొమురవెల్లి మల్లన్న కల్యాణం

- పట్టువస్త్రాలు, తలంబ్రాలను సమర్పించనున్న మంత్రి కొండా సురేఖ
- ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- బందోబస్తు చర్యలను సమీక్షించిన అడిషనల్ డీసీపీ శ్రీనివాస్‌రావు
- కొమురవెల్లి మల్లన్న ఆలయ పునరుద్ధరణ కమిటీ నియామకం
- నాలుగు నెలల కాలపరిమితితో జంబో కమిటీ ఏర్పాటు.. 20 మందికి అవకాశం

7 వ పేజీ

అంధకారంలోకి పిల్లల భవిష్యత్!

- కానరాని వర్క్‌సైట్ పాఠశాలలు
- బడిబయట 480 మంది పిల్లలు
- అందులో వలస కూలీల పిల్లలే అధికం
- నిర్మాణ రంగ వ్యాపార సంస్థల నిర్లక్ష్యం
- కన్నెత్తి చూడని సంబంధితశాఖ అధికారులు



సిద్ధిపేటలోని ప్రభుత్వ వైద్యకళాశాల వద్ద వలస కార్మికుల పిల్లలతో మాట్లాడుతున్న విద్యాశాఖ అధికారులు

ఉపాధి కోసం ఉన్న ఊరిని వదలివచ్చిన వలసకూలీల పిల్లల భవిష్యత్ అంధకారంలోకి వెళ్తున్నది. పెద్ద పెద్ద వ్యాపార సంస్థలు అందులో పనిచేస్తున్న వారి పిల్లల కోసం వర్క్‌సైట్ పాఠశాలలు ఏర్పాటు చేయాలి. కానీ సిద్దిపేట జిల్లాలో ఇలాంటి నిబంధనలు ఎక్కడా అమలు కావడం లేదు. సంబంధితశాఖ అధికారులు పర్యవేక్షించిన దాఖలాలూ లేవు. కార్మికశాఖ అధికారులు ఆఫీసులకే పరిమితమవుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారులకు రావాల్సిన ముడుపులు ఆయా కంపెనీల యాజమాన్యాలు ఇస్తుండడంతో అటువైపు కూడా తొంగిచూసిన దాఖలాలు లేవని పలు కార్మిక సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు.

సిద్దిపేటరూరల్, జనవరి 5: సిద్దిపేట జిల్లాలో డిసెంబరు 9నుంచి బడిబాటలో భాగంగా సర్వే చేపట్టారు. నాటి నుంచి నేటి వరకు జిల్లావ్యాప్తంగా బడిబయట ఉన్న 480 మంది పిల్లల్ని అధికారులు గుర్తించారు. వీరిలో సిద్దిపేట జిల్లా కేంద్రం చుట్టూ వ్యాపార సంస్థల్లో, భవన నిర్మాణాల వద్ద, పౌల్ట్రీఫామ్స్‌లలో, ఇటుకబట్టీలలో ఇతర రాష్ట్రాలకు చెందిన వలస కార్మికుల పిల్లలే అధికంగా ఉన్నారు.

సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ భవన నిర్మాణ పనులకు వచ్చిన కార్మికుల పిల్లలు సుమారు 20 మంది, స్థానిక ప్రభుత్వ మెడికల్ కళాశాల భవన నిర్మాణం వద్ద సుమారు 20 మంది, గాడి చర్లపల్లి గ్రామ శివారులో గల సిరామిక్స్ పైపుల ఫ్యాక్టరీ వద్ద 18 మంది, నారాయణరావుపేట మండలంలోని మల్యాల గ్రామం పౌల్ట్రీ ఫామ్స్ వద్ద 18 మంది, హుస్నాబాద్, గజ్వేల్, దుబ్బాక డివిజన్లలోని పలుచోట్ల వలస కార్మికుల పిల్లల్ని గుర్తించినట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. వీరికి త్వరలోనే వర్క్‌సైట్ పాఠశాలలు ఏర్పాటు చేయించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు.

17 వర్క్‌సైట్లు

జిల్లావ్యాప్తంగా 17 వర్క్‌సైట్లను అధికారులు గుర్తించారు. ఇక్కడ 155 మంది వలస కూలీల పిల్లలు ఉన్నారు. వీరంతా ఇతర రాష్ట్రాలకు చెందిన వారు. 6 నుంచి14 సంవత్సరాల మధ్య గల పిల్లలు 129. 14-19 ఏళ్ల మధ్య వయస్సు గల పిల్లలు 153 మంది బడిబయట ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వీరందరికీ చదువుకునే వెసులుబాటు కల్పించనున్నారు. పనికి వెళ్తున్న పిల్లల తల్లిదండ్రులకు బడిబాటలో భాగంగా కౌన్సెలింగ్ ఇస్తున్నారు. పిల్లలను తిరిగి పాఠశాలలకు పంపేలా చర్యలు తీసుకుంటున్నారు.

నిబంధనలు పాటించకపోతే చర్యలు

- బైతి భాస్కర్, సెక్టోరియల్ అధికారి, సిద్ధిపేట



ఇతర రాష్ట్రాల కార్మికులకు ఉపాధి కల్పించడం ఎంత ముఖ్యమో వారి పిల్లలకు విద్య నేర్పించడం అంతే ముఖ్యం. జిల్లాలో నిర్మాణ రంగం, ఇటుక బట్టీ వ్యాపారులు, పౌల్ట్రీ యజమానులు కార్మికుల పిల్లల కోసం వర్క్‌సైట్ పాఠశాలలను వెంటనే ఏర్పాటు చేయాలి. అవసరమైన విద్యా సౌకర్యాలు కల్పించాలి. నిబంధనలు పాటించకపోతే చట్టపరమైన చర్యలు తప్పవు. జనవరి 10న సర్వే పూర్తికాగానే వర్క్‌సైట్ పాఠశాలల ఏర్పాటు చేస్తాం.



మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్

ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా ఎంట్రీ చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్
- ప్రజా పాలన దరఖాస్తుల డాటా ఎంట్రీపై శిక్షణా కార్యక్రమం

సిద్దిపేట అగ్రికల్చర్, జనవరి 5 : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులన్నింటినీ ప్రతీ ఆపరేటర్ జాగ్రత్తగా కంప్యూటర్‌లో ఆన్‌లైన్ ఎంట్రీ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రజాపాలనలో స్వీకరించిన దరఖాస్తుల డాటాఎంట్రీపై ఎంపిక చేసిన ఆపరేటర్లకు జిల్లాస్థాయి శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అభయ హస్తం పథకంలో భాగంగా చేపట్టిన ప్రతిష్ఠాత్మక కార్యక్రమం ప్రజా పాలన అని చెప్పారు. ప్రజా పాలన ద్వారా ప్రభుత్వం గ్యారంటీ పథకాలపై స్వీకరించిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేయాల్సి ఉంటుందని తెలిపారు. సిద్దిపేట జిల్లాలో గ్రామానికి ఒకరు, ప్రతి మున్సిపల్ వార్డుకు ఒకరు చొప్పున జిల్లాలో మొత్తం 552 మంది ఆపరేటర్లు, 26 మంది మాస్టర్ ట్రైనర్స్ పనిచేయనున్నారని పేర్కొన్నారు. ప్రజా పాలన కార్యక్రమం ఈనెల 6న ముగుస్తుంది కాబట్టి మండలాల్లో ఎంపీడీవోలు, తహసీల్దార్లు ఆయా ఆపరేటర్లను గ్రామానికి ఒకరిని ఎంపిక చేసి డాటా ఎంట్రీ చేయించాలని చెప్పారు. అందుకు కావాల్సిన కంప్యూటర్, ప్రింటర్, ఇంటర్నెట్, తదితర సదుపాయాలు కల్పిస్తారని తెలిపారు. దరఖాస్తులు నింపే ప్రక్రియపై ప్రజలకు విస్తృతంగా ప్రచారం చేశాం కాబట్టి అభ్యర్థులు దరఖాస్తులలో రాసిన వివరాలను మాత్రమే ఎంట్రి చేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో దరఖాస్తులను ఎంట్రీ చేసే సమయంలో ఎలాంటి తప్పులూ చేయకూడదన్నారు. అందుబాటులో గ్రామపంచాయతీ సెక్రటరీ, మున్సిపల్‌వార్డు అధికారులు ఉంటారని, ఎలాంటి సమస్యలు ఎదురైనా ఎంపీడీవో, తహసీల్దార్, మాస్టర్ ట్రైనర్స్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ జయదేవ్ ఆర్యా, డీపీవో దేవకి దేవి, కలెక్టరేట్ ఏఓ అబ్దుల్ రహమాన్, ఏంపీడీవోలు, ఎంపీవోలు తదితరులు పాల్గొన్నారు.



శిక్షణ కార్యక్రమానికి హాజరైన అధికారులు, ఆపరేటర్లు



సిద్దిపేట పట్టణం

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మెరిసిన సిద్దిపేట

- జాతీయ జోనల్‌స్థాయిలో దక్కిన చోటు

7 వ పేజీ

బాల్య వివాహాలతో భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు




మాట్లాడుతున్న ఎస్ఐ సుభాష్‌గౌడ్

చిన్నకోడూరు, జనవరి 5: బాల్యంలోనే వివాహనం చేసుకొని భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణాపై సమాచారం ఉంటే తెలియజేయాలని ఎస్ఐ సుభాష్‌గౌడ్ సూచించారు. శుక్రవారం మండలంలోని అనంతసాగర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ నిర్మూలన, మానవ అక్రమ రవాణా నిర్మూలన, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, సైబర్ నేరాల పై సిద్దిపేట షీటీమ్ బృందంతో కలిసి ఆయన అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తులను నమ్మి మోసపోవద్దన్నారు. సెల్ ఫోన్స్ అవసరం మేర మాత్రమే వినియోగించాలని ఎస్ఐ విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిద్దిపేట షీటీమ్ బృందం పాల్గొన్నారు.



సంక్రాంతి శుభాకాంక్షలతో
ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల




సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్
సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ (ఒక్క రోజు)
శాంతి 70ఎంఎం ఎ/సి - నారాయణగూడ (ఒక్క రోజు)

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	లక్ష్మీనరసింహ - మియాపూర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
అట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎస్2 నోవు - మల్లాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ	టివోలి - సికింద్రాబాద్
జిఎస్ఎమ్ - మదీనగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
నెక్లెప్ సత్య - కవాడిగూడ	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	షా షహెన్‌షా - చింతల్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	మూవీమ్యాక్స్ - మౌలాలి
మంత్రామాల్ - అత్తాపూర్	జె.పి.సినిమాస్ - చందానగర్
సుధా - శాలిబండ	మరియు
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	మీ అభిమాన థియేటర్లలో


సంక్రాంతి శుభాకాంక్షలతో
ఈనెల 13న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	లక్ష్మీనరసింహ - మియాపూర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
అట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎస్2 నోవు - మల్లాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ	టివోలి - సికింద్రాబాద్
జిఎస్ఎమ్ - మదీనగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
నెక్లెప్ సత్య - కవాడిగూడ	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	షా షహెన్‌షా - చింతల్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	మూవీమ్యాక్స్ - మౌలాలి
మంత్రామాల్ - అత్తాపూర్	జె.పి.సినిమాస్ - చందానగర్
సుధా - శాలిబండ	మరియు
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	మీ అభిమాన థియేటర్లలో

సంక్రాంతి శుభాకాంక్షలతో
ఈనెల 14న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	లక్ష్మీనరసింహ - మియాపూర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
అట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎస్2 నోవు - మల్లాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ	టివోలి - సికింద్రాబాద్
జిఎస్ఎమ్ - మదీనగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
నెక్లెప్ సత్య - కవాడిగూడ	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	షా షహెన్‌షా - చింతల్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	మూవీమ్యాక్స్ - మౌలాలి
మంత్రామాల్ - అత్తాపూర్	జె.పి.సినిమాస్ - చందానగర్
సుధా - శాలిబండ	మరియు
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	మీ అభిమాన థియేటర్లలో

సంక్రాంతి శుభాకాంక్షలతో
ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల
ADVANCE BOOKING ON 9TH



సప్తగిరి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND


అంజలి 70 - సికింద్రాబాద్	కుమార్ ఎ/సి - కాచిగూడ	విమల్ 70 - బాలానగర్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	జిఎస్ఎమ్ - మదీనగూడ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	నెక్లెప్ సత్య - కవాడిగూడ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీనరసింహ - మియాపూర్
ఆర్.కె. - బంజారాహిల్స్	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	మంత్రామాల్ - అత్తాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
గలేరియా - పంజాగుట్ట	సుధా - శాలిబండ	మూవీటైమ్ - అమీర్‌పేట
ఐకాన్ - హైటెక్‌సిటీ	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	టివోలి - సికింద్రాబాద్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీ ప్లానెట్ - కొంపల్లి	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అట్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ రాధిక - కాప్రా	షా షహెన్‌షా - చింతల్
ఎస్2 నోవు - మల్లాపూర్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	మూవీమ్యాక్స్ - మౌలాలి
ఎం.పి మాల్ - కాచిగూడ		జె.పి.సినిమాస్ - చందానగర్

వెంకట్రామ - వరంగల్	ప్రతిమ - కరీంనగర్	పివిఆర్ ఎ/సి - నిజామాబాద్	దేవి 70ఎ/సి - జిడ్వర్ల	కెమిని - మంచిర్యాల
ఎస్2 - వరంగల్	శ్రీనివాస - కరీంనగర్	సినిమాస్ - ఆర్మూర్	PVN 70 - నల్గొండ	విక్టోరీ - మిర్యాలగూడ
శ్రీదేవి - హన్మకొండ	మ్యాక్‌లోక్ - గోదావరిఖని	కిన్నెర 70 - కోరుట్ల	శ్రీనివాస - పాలకొండ	[illegible] - హుజూర్నగర్
ఆనంద్ - భూపాలపల్లి	వెంకటేశ్వర - మంచిర్యాల	వెంకటరమణ - మెట్పల్లి	దేవి 70 - [illegible] నర్సాపూర్	జిపిఆర్ 70 - కోదాడ
శాంతి 70 - మర్రిపెడ	సినీమ్యాక్స్ - నిజామాబాద్	భద్రాద్రి 70 - భువనగిరి	శ్రీనివాస - నర్సాపూర్	పార్థసారథి - కల్వకుర్తి
లక్ష్మీ 70 ఎ/సి - తొర్రూర్	సంగీత ఎ/సి - పెద్దపల్లి	[illegible] - [illegible]	శ్రీదేవి 70 - కొత్తకోట	వెంకటరమణ 70 -
పరమేశ్వరి - కొత్తగూడెం	శారద ఎ/సి - పరిగి	శ్రీకృష్ణ 70 - [illegible]	[illegible] 70ఎంఎం - బైంసా	సిర్పూర్‌కాగజ్‌నగర్
శాంతి 70 - పాల్వంచ	విశ్వేశ్వర 70 - [illegible]	వెంకటేశ్వర 70 - గద్వాల్	[illegible]రామ - కోదాడ	మరియు
లక్ష్మీ - మహబూబాబాద్	[illegible] దీప - నిజామాబాద్	శ్రీమాధవి ఎ/సి - [illegible]	వెంకటేశ్వర - కోదాడ	మీ అభిమాన థియేటర్లలో

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

విజయవంతమైన 2వ వారం

తగ్గించిన టికెట్ రేట్లతో **డెవిల్** చూసి ఆనందించండి
సింగిల్ స్క్రీన్ టికెట్ రేటు - 150/-, మల్టీప్లెక్స్ రేటు - 175/- 250/-



సుదర్శన్ 35 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

అర్జున్ 70 - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
వెంకటరమణ/పద్మావతి కాంప్లెక్స్ - కాచిగూడ 11.30,6.15
లక్ష్మీకళ - మూసాపేట్ 11.30,2.50,6.30,9.45

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.35,1.10,4.30,7.10,10.40	ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 4.15,6.30,10.30	మంత్రామాల్ - అత్తాపూర్ 10.20,1.15,4.30,10.55
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.40,1.05,4.05,7.50,10.45	గలేరియా - పంజాగుట్ట 1.20,7.00,10.10	సుధా - శాలిబండ 3.55,11.00
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.50,2.30,5.35,8.15,11.15	ఐకాన్ - హైటెక్‌సిటీ 12.25,7.00,10.10	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.00,4.30,11.10
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.55,1.30,4.25,7.30,10.25	పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 12.30,7.40,10.50	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 12.30,3.45,10.40
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 11.00,1.40,4.35,7.30,10.25	పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 4.15,7.40,10.50	మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 1.00,4.00,10.50
ఏషియన్ రాధిక - కాప్రా 10.40,1.35,4.20,7.35,10.20	ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి 11.10,1.10,7.40	మిరాజ్ సినిమాస్ - చందానగర్ 1.00,4.00,10.50
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.55,1.35,4.45,7.35,10.35	అట్రియమ్ - గచ్చిబౌలి 1.05,7.30	లక్ష్మీనరసింహ - మియాపూర్ 1.20,7.50,10.40
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 11.00,1.40,4.35,7.30,10.30	ఎస్2 నోవు - మల్లాపూర్ 11.50,7.00,10.10	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 1.20,4.20,7.40
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.50,7.30,10.30	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.45,1.45,4.45,7.45,10.45
షా షహెన్‌షా - చింతల్ 11.15,2.30,6.15,9.30	ఎం.పి మాల్ - కాచిగూడ 12.30,10.20	మూవీటైమ్ - అమీర్‌పేట 10.00,1.30,4.30,7.30,10.30
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.50,1.40,4.35,7.30,10.35	జిఎస్ఎమ్ - మదీనగూడ 12.25,3.30,6.35,9.40	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 10.30,1.30,4.30,7.30,10.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.50,7.00,10.10	నెక్లెప్ సత్య - కవాడిగూడ 12.45,3.50,7.00,10.00	టివోలి - సికింద్రాబాద్ 10.30,1.50,4.50,7.50,10.45
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.25,1.05,7.40,10.50	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 12.35,3.40,6.45,9.50	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 2.10,7.45,10.35
ఆర్.కె. - బంజారాహిల్స్ 12.50,7.35,10.45	మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.20,4.15,11.00	మూవీమ్యాక్స్ - మౌలాలి 10.30,1.30,4.30,7.45,10.45
	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.00,1.00,7.50	

ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.30,9.30	శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 11.15,6.15	మూవర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.15,2.15,6.15,9.15	మెట్రో 70 - బహదూర్‌పుర 11.30,2.30,6.30,9.30
తారక్ 70ఎంఎం - షాపూర్ 11.15,2.15,6.15,9.15	జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం 11.00,2.00,6.00,9.00	కృష్ణ 70 - ఆలియాబాద్ 11.00,2.00,6.00,9.00	వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00
అంజలి 70ఎంఎం - సికింద్రాబాద్ 11.15,2.15,6.15,9.15	శ్రీలక్ష్మి క.ఎం. ఎ/సి - బొల్లారం 11.30,2.30,6.30,9.30	శ్రీసాయిపూజ 70 - సూరారం 11.00,2.00,6.00,9.00	శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
పుష్ప 70ఎంఎం - వనస్థలిపురం 11.00,2.15,6.00,9.15	అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00	మహాలక్ష్మి 70 - కొత్తపేట 11.15,2.30,6.15,9.45	సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
రంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00	శ్రీదేవి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15	శ్రీ రమణ 35 - అంబర్‌పేట 11.15,2.15,6.15,9.15	మహేశ్వరి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
ఆరాధన 70ఎంఎం - తార్నాక 11.00,2.00,6.00,9.00	విజేత 70 ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00	లక్ష్మి 70 ఎంఎం - శంషాబాద్ 11.30,2.30,6.00,9.00	ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మెరిసిన సిద్దిపేట

● జాతీయ జోనల్ స్థాయిలో అవార్డు



సిద్దిపేట మున్సిపల్ కార్యాలయం

సిద్దిపేట టౌన్, జనవరి 5 : కేంద్రం ప్రకటించిన స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల్లో సిద్దిపేట మున్సిపాలిటీ మెరిసింది. జాతీయ జోనల్ స్థాయిలో లక్షకుపైగా ఉన్న జనాభా విభాగంలో అవార్డును కైవసం చేసుకున్నది. స్వచ్ఛతపై నిర్వహించిన సిటీజన్ ఫీడ్ బ్యాక్‌లో అగ్రస్థానంలో నిలిచి జాతీయస్థాయిలో గుర్తింపును సొంతం చేసుకున్నది. ప్రజల భాగస్వామ్యం, ప్రజాప్రతినిధులు, అధికారుల కృషి వల్లే మరోసారి జాతీయ స్థాయిలో సిద్దిపేటకు స్వచ్ఛ సర్వేక్షణ్ జోనల్ స్థాయిలో అవార్డు వచ్చిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులకు అభినందనలు తెలియజేశారు.

ఏసీబీ అధికారులమంటూ బెదిరింపు కాల్

● దుబ్బాక మున్సిపాలిటీలో అసిస్టెంటు ఇంజనీర్‌కు కుచ్చుటోపీ

దుబ్బాక, జనవరి 5 : దుబ్బాక మున్సిపాలిటీలో పనిచేస్తున్న అసిస్టెంటు ఇంజనీర్ యాదగిరికి ఏసీబీ అధికారులమంటూ ఫోన్ చేసి దుండగులు బెదిరింపులకు పాల్పడ్డారు. 'నీపై పలు ఆరోపణలున్నాయని, రైడ్ చేయకుండా ఉండాలంటే రూ.రెండు లక్షల చెల్లించాలి' అని ఫోన్‌లో బెదిరించారు. వారి మాటలను నమ్మి అకౌంట్ నంబరుకు రూ.50వేలను పంపించారు. ఆ తర్వాత అలాగే బెదిరింపు కాల్స్ వచ్చాయి. దీంతో ఆయన ఆన్‌లైన్ మోసం జరిగిందని గుర్తించి 1930 టోల్‌ఫ్రీకి రిపోర్ట్ చేశారు. యాదగిరి ఫిర్యాదు మేరకు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

లైసెన్స్ లేకుండా డయాసెరిన్ తయారీ

● రూ.50 లక్షల విలువైన 236 కిలోల ఔషధం స్వాధీనం

హైదరాబాద్, హైదరాబాద్ సిటీ, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): అనుమతిలేకుండా తయారు చేస్తున్న డయాసెరిన్ ఔషధాన్ని డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్(డీసీఏ) అధికారులు పట్టుకున్నారు. కీళ్ల వ్యాధుల కోసం వినియోగించే రూ.50 లక్షల విలువైన 236 కిలోల డయాసెరిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం బొంతపల్లిలోని రక్షిత్ డ్రగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నిర్వాహకులు ఎలాంటి లైసెన్సు లేకుండానే అక్రమంగా డయాసెరిన్‌ను తయారు చేస్తున్నట్టు అధికారులు గుర్తించారు. ఆకస్మిక దాడుల సందర్భంగా పసుపు రంగు పౌడర్‌తో నిండిన 9 డ్రమ్ముల్లో (సీడీఈ-1 అని లేబుల్ ఉంది) డయాసెరిన్ ఔషధం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఇప్పటికే వివిధ బ్యాచ్‌లతో తయారైన డయాసెరిన్‌ను కంపెనీ విక్రయించినట్లు తేల్చారు. డయాసెరిన్ నమూనాలను పరీక్షలకు పంపారు. నేరస్థులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఔషధ నియంత్రణ మండలి డైరెక్టర్ జనరల్ కమలాసన్‌రెడ్డి తెలిపారు.

రేపే కొమురవెల్లిలో మల్లన్న కల్యాణం

● పట్టువస్త్రాలు, తలంబ్రాలను సమర్పించనున్న మంత్రి కొండా సురేఖ

● ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి





మల్లన్న స్వర్ణ కిరీటం, అమ్మవార్ల మంగళసూత్రాలు, ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

చేర్యాల, జనవరి 5: కోరమీసాల కొమురవెల్లి మల్లన్న పెండ్లి ఘడియలు సమీపిస్తున్నాయి. ఆలయ ప్రాంగణంలోని తోటబావి ప్రదేశంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కల్యాణ మంటపంలో మల్లికార్జునస్వామి కేతలమ్మ, మేడలాదేవీని వివాహమాడనున్నారు. మార్గశిరమాసం చివరి ఆదివారాన్ని పురస్కరించుకుని వీరశైవాగమ శాస్త్రం ప్రకారం నిర్వహించే కల్యాణంతో స్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రారంభంకానున్నాయి. మల్లన్న కల్యాణానికి పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులతో పాటు ప్రముఖులు హాజరుకానుండటంతో అధికారులు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. దేవదేవుల కల్యాణాన్ని తిలకించేందుకు వేలాదిమంది భక్తులు తరలిరానునండంతో ఇక్కట్లు తలెత్తకుండా సౌకర్యాలు కల్పిస్తున్నారు. శనివారం వీరశైవ పీఠాధిపతి ఉజ్జయిని సద్ధర్మ సింహాసనాధీశ్వర వీరశైవ పీఠాధిపతి సిద్ధలింగ రాజదేశికేంద్ర శివాచార్య మహాస్వామి కొమురవెల్లికి చేరుకోనున్నారు. ఆయన పర్యవేక్షణలో కల్యాణ కైంకర్యం కొనసాగనున్నది.

ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు, తలంబ్రాలు

స్వామివారి కల్యాణానికి ప్రభుత్వం తరఫున లాంఛనంగా రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ పట్టువస్త్రాలు, తలంబ్రాలను తీసుకురానున్నారు. అలాగే మంత్రులు పొన్నం ప్రభాకర్‌గౌడ్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, ఇతర ప్రముఖులు హాజరుకానున్నారు.

కల్యాణ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

కొమురవెల్లి మల్లన్న కల్యాణ ఏర్పాట్లను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా తోటబావి వద్ద ఏర్పాటు చేస్తున్న కల్యాణవేదిక, గ్యాలరీల ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. మల్లన్న కల్యాణం ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. కల్యాణ క్రతువుకు అన్నివిధాలా సహకరించనున్నామని, ఆలయాధికారులు, జిల్లా యంత్రాంగానికి తగిన సూచనలు చేశామన్నారు. ఆయన వెంట ఎంపీపీ తలారి కీర్తన, జడ్పీటీసీ సిలివేరు సిద్ధప్ప, వైస్ ఎంపీపీ కాయిత రాజేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గీస భిక్షపతి, మాజీ సర్పంచు పడిగన్నగారి మల్లేశం, నాయకులు జింకల పర్వతాలుయాదవ్, బండమీది కర్ణాకర్ తదితరులు ఉన్నారు.

పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు : అడిషనల్ డీసీపీ

మల్లన్న కల్యాణం దృష్ట్యా పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సిద్దిపేట అడిషనల్ డీసీపీ అడ్మిన్ అందె శ్రీనివాస్‌రావు అన్నారు. ఆయన ఆలయ పరిసరాలను పరిశీలించి బందోబస్తు చర్యలపై సిబ్బందికి సూచనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా బందోబస్తు చేపట్టనున్నామన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నిరంతర నిఘా ఉంటుందని, కంట్రోల్‌రూమ్ ఏర్పాటు చేశామన్నారు. ఆయన వెంట హుస్నాబాద్ ఏసీపీ సతీశ్, చేర్యాల సీఐ సత్యనారాయణరెడ్డి, ఎస్ఐ నాగరాజు ఉన్నారు.

సుముహూర్తం : స్వస్తిశ్రీ శోభకృత్ నామ సంవత్సర మార్గశిర మాసం ఏకాదశి తేదీ 07-01-2024 ఆదివారం రోజున ఉదయం 10-45 గంటలకు

కల్యాణ వేదిక : కొమురవెల్లి మల్లన్న ఆలయ పరిధిలోని తోటబావి ప్రాంగణం

కన్యాదాతలు : మహదేవుని వంశస్థులైన మహదేవుని మల్లికార్జున్ దంపతులు(కేతలమ్మ, మేడలాదేవీ తరఫున)

కన్యాగ్రహీతలు : పడిగన్నగారి వంశస్థులైన పడిగన్నగారి మల్లికార్జున్ దంపతులు (మల్లన్న తరఫున) గర్భాలయంలో కన్యాదాతలు : మహదేవుని వంశస్థులైన మహదేవుని సాంబయ్య దంపతులు

గర్భాలయంలో కన్యాదాతలు : మహదేవుని వంశస్థులైన మహదేవుని సాంబయ్య దంపతులు

కన్యాగ్రహీతలు : పడిగన్నగారి వంశస్థులైన పడిగన్నగారి మల్లయ్య

ఆహ్వానితులు : ఆలయ కార్యనిర్వహణాధికారి, వీరశైవ అర్చక, యాదవపూజారుల బృందం, ఆలయ సిబ్బంది

వేద పర్యవేక్షణ : ఉజ్జయిని సద్ధర్మ సింహాసనాధీశ్వర వీరశైవ పీఠాధిపతి సిద్ధలింగ రాజదేశికేంద్ర శివాచార్య మహాస్వామి

కొమురవెల్లి మల్లన్న ఆలయ పునరుద్ధరణ కమిటీ నియామకం

● నాలుగు నెలల కాలపరిమితితో జంబో కమిటీ.. 20 మందికి చోటు

చేర్యాల, జనవరి 5 : కొమురవెల్లి మల్లన్న ఆలయ పునరుద్ధరణ కమిటీ నియామకమైంది. తొలుత కమిటీ ఏర్పాటుపై ఊగిసలాట నెలకొన్నప్పటికీ ఏడో తేదీన స్వామివారి కల్యాణం జరగనుండటంతో దేవాదాయ శాఖ 20 మందితో కూడిన జంబో కమిటిని ప్రకటించింది. శుక్రవారం రాత్రి మెమో నం.30360/ఎండోమెంట్-2/ఎ2/2023, ప్రకారం ఉత్తర్వులు జారీ చేసింది. కమిటీలో పర్పాటకం లక్ష్మారెడ్డి, కొమ్ము రాజేశ్వరి, అంబాల ఉమారాణి, అల్లం శ్రీనివాస్, పయ్యావుల ప్రవీణ్‌యాదవ్, బోయిని సాయికుమార్, లింగంపల్లి శ్రీనివాస్, ముస్త్యాల దామోదర్, ఎర్రబచ్చలి శ్రీనివాస్, మేడికుంట శ్రీనివాస్, చిరుమల్ల నర్సింహులు, చీపురు భిక్షపతి, కాయిత మోహన్‌రెడ్డి, గడ్డం వీరభద్రప్ప, పాత్య శ్రీనివాస్, తాళ్లపల్లి రమేశ్, కామిడి రమణారెడ్డి, సిపిరి కిరణ్‌కుమార్‌యాదవ్, బండారు మధుసూధన్, కె.అంజయ్యయాదవ్‌కు చోటు కల్పించారు. భక్తుల వసతుల కల్పన, ఆలయాభివృద్ధి పర్యవేక్షణకే కమిటీ పరిమితం కానుంది. ఎలాంటి పాలనపరమైన నిర్ణయాలు తీసుకోరాదు. కమిటీ పదవీకాలం నాలుగు నెలలపాటు ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సాధారణంగా కమిటీలో అత్యల్పంగా 9, అత్యధికంగా 14 మందికి చోటు కల్పించేవారు. కానీ సుమారు 15 ఏళ్ల అనంతరం మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే 20 మందితో జంబో కమిటీని నియమించారు.

సంగారెడ్డి జీజీహెచ్‌లో 2డీ-ఎకో కష్టాలు!

● ఇబ్బందులు పడుతున్న రోగులు

సంగారెడ్డి అర్బన్, జనవరి 5 : సంగారెడ్డిలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో 2డీ-ఎకో స్కానింగ్ సేవలు పొందేందుకు రోగులకు కష్టాలు తప్పడం లేదు. స్కానింగ్ తీసే సిబ్బంది ఎప్పుడొచ్చి, ఎప్పుడెళ్తారో తెలియని పరిస్థితి నెలకొన్నది. ఫలితంగా రోగులకు మాత్రం నిరీక్షణ తప్పడం లేదు. చేసేదీ లేక కొందరు ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారు.

కార్డియాలజిస్ట్, ఇంకో వైద్యుడు ఉన్నా అంతే!

జీజీహెచ్‌లోని కార్డియాలజీ ఐసీయూ విభాగంలో 2డీ-ఎకో స్కానింగ్ తీసేందుకు కార్డియాలజిస్టును నియమించారు. ఆయన లేనపుడు మరో వైద్యుడు 2డీ-ఎకో స్కానింగ్ తీస్తుంటారు. అయితే వీరిద్దరూ ఎప్పుడొచ్చి, ఎప్పుడెళ్తారో తమకే తెలియదని తోటి వైద్య సిబ్బంది చెప్పడం గమనార్హం. ఒంటి గంట దాటిందంటే 2డీ-ఎకో స్కానింగ్ కేంద్రం మూసేస్తున్నారు. మళ్లీ మరుసటి రోజు రావాల్సిందేనని రోగులు, సిబ్బంది పేర్కొంటున్నారు.మరో విచిత్రమేమిటంటే అత్యవసరంగా ఎవరికైనా 2డీ-ఎకో స్కానింగ్ తీయాల్సి వస్తే బయటికి పంపలేక సాధారణ ఈసీజీని టెక్నిషియన్‌తో తీయించి రిపోర్టు ఇస్తున్నారు. 2డీ-ఎకో స్కానింగ్ కోసం ఈ ఆస్పత్రిలో కొన్ని నెలలుగా అవాంతరాలు ఎదురవుతున్నాయి. స్కానింగ్ తీసే డాక్టర్లు సెలవులో ఉండడం, ఉన్నా సక్రమంగా రాకపోవడం వంటి సంఘటనలు ఉన్నాయి. ఫలితంగా రోగులు ఇబ్బందులు పడుతున్నారు. మానవ శరీరంలో అత్యంత ముఖ్యమైన అవయవం గుండె. అలాంటి గుండె జబ్బు ఏంటో తెలుసుకునేందుకు సకాలంలో 2డీ-ఎకో తీస్తేనే రోగం తెలుస్తుంది. తద్వారా వైద్య సేవలందించేందుకు ఆస్కారం ఉంటుంది. ఆలస్యమైతే ప్రాణానికే ప్రమాదం పొంచి ఉంటుంది. ఈ నేపథ్యంలో 2డీ-ఎకో స్కానింగ్ సేవల్లో జరుగుతున్న అవాంతరాలను ఆస్పత్రి అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించాల్సి ఉన్నది. అంతేకాకుండా 24 గంటలు సేవలందించేలా అనుభవం కలిగిన టెక్నిషియన్‌ను పర్మనెంట్‌గా నియమించాలని రోగులు వేడుకుంటున్నారు.



2డీ-ఎకో స్కానింగ్ కోసం వేచిచూస్తున్న రోగులు

తప్పులు దొర్లకుండా దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

● ఈ నెల 17 వరకు ప్రక్రియ పూర్తి చేయాలి

● మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా



మెదక్ అర్బన్, జనవరి 5: ప్రజాపాలన ద్వారా స్వీకరించిన దరఖాస్తుల వివరాలను తప్పులు దొర్లకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కంప్యూటర్ ఆపరేటర్లకు డాటా ఎంట్రీపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా గ్రామపంచాయతీల్లో 425 మంది, మున్సిపాలిటీల్లో 55 మందితో బృందాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ బృందంలో ఒక డాటా ఎంట్రీ ఆపరేటర్, ఒక పంచాయతీ సెక్రటరీ, దరఖాస్తు కౌంటర్ ఇన్‌చార్జి ఉంటారని కలెక్టర్ తెలిపారు. 319 మంది ప్రభుత్వ, 161 మంది ప్రైవేటు డాటా ఎంట్రీ ఆపరేటర్లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఒక్కొక్క కంప్యూటర్ ఆపరేటర్ 500 దరఖాస్తులను ఎంట్రీ చేయాల్సి ఉంటుందన్నారు. ఈ నెల 17 వరకు ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. తప్పులు లేకుండా నమోదు చేయాలన్నారు. ఒక్కటి గల్లంతు కాకుండా పూర్తి జాగ్రత్త వహించి భద్రపరచాలన్నారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు రమేష్, వెంకటేశ్వర్లు, డీపీవో సాయిబాబా, ఈడీఎం సందీప్, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

చైనా మాంజా మహా డేంజర్

● వద్దన్నా పతంగుల ఎగురవేతలో వాడకం

● నిషేధించినా విచ్చలవిడిగా అమ్మకాలు

● పెరిగిన గాలిపటాల ధరలు



మెదక్, జనవరి 5 : సంక్రాంతి పండుగ వస్తోందంటే చాలు చిన్నాపెద్దా పతంగులను ఎగురవేసేందుకు ఆసక్తి చూపిస్తారు. ఇప్పటికే సెలవు దినాల్లో పతంగులను ఎగురవేస్తూ సందడి చేస్తున్నారు. అయితే పతంగులను ఎగరవేసేందుకు వినియోగించే చైనా మాంజాపై నిషేధం ఉన్నప్పటికీ పలుచోట్ల విచ్చలవిడిగా విక్రయిస్తున్నారు.

మాంజాతో ముప్పు

చైనా మాంజా ప్లాస్టిక్, నైలాన్, సింథటిక్ దారానికి గాజుపొడి, కొన్ని రసాయనాలను అద్ది తయారు చేస్తారు. తక్కువ బరువుతో దృఢంగా ఉండడంతో ఈ రకం మాంజా పట్ల మక్కువ చూపుతున్నారు. అయితే పతంగులు తెగి ఈ మాంజా చెట్లకు, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లకు వేళాడుతున్నది. ఈ మాంజా చుట్టుకుని పక్షులు, మూగజీవాలతో పాటు మనుషులకు ముప్పు వాటిళ్లే ప్రమాదం ఉంది. అక్కడక్కడ మురుగు కాల్వల్లోనూ ఈ దారం పేరుకుపోతున్నది. పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 ప్రకారం ఈ మాంజాను ప్రభుత్వం నిషేధించింది. ఈ చట్టం ప్రకారం చైనా మాంజా అమ్మినా, వినియోగించినా శిక్షార్హులు. జైలుశిక్షతో పాటు రూ.లక్ష వరకు జరిమానా విధించవచ్చు. అయినా అవగాహన లేక కొందరు, ఇతర మాంజాలు దొరకక ఇంకొందరు, కావలనే మరికొందరు చైనా మాంజానే వినియోగిస్తున్నారు. పూర్తిగా వాడకపోవడమే పర్యావరణానికి శ్రేయస్కరమని నిపుణులు చెబుతున్నారు.

హైదరాబాద్ నుంచి దిగుమతి

చైనా మాంజాను హైదరాబాద్ నుంచి స్థానిక వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. పాతబస్తీలోని పలు ప్రాంతాల్లో హోల్‌సేల్ వ్యాపారులు అక్రమ మార్గాల్లో దీనిని దిగుమతి చేసుకుంటున్నారని సమాచారం. పశ్చిమబెంగాల్ తదితర రాష్ట్రాల నుంచి వ్యాపారులకు చైనా మాంజా సరఫరా అవుతుందని తెలుస్తోంది. దొంగచాటుగా తెప్పించుకుంటున్న వ్యాపారులు జిల్లాలో గుట్టచప్పుడుకాకుండా విక్రయిస్తున్నారు. స్థానికంగా అధికారులు నిఘా పెంచాల్సిన అవసరమున్నది.

పెరిగిన పతంగుల ధరలు

ఈ ఏడాది మార్కెట్‌లో గాలిపటాల ధరలు పెరిగాయి. ప్రతీ ఏడాది పేపర్ రేట్లు హెచ్చవడం మూలంగా గాలిపటాల ధరలూ పెంచాల్సి వస్తోందని వ్యాపారులు చెబుతున్నారు. గతేడాది సంక్రాంతి సీజన్‌లో రూ.పదికి విక్రయించిన చిన్నసైజ్ పతంగి ఈసారి రూ.ఇరవైకి అమ్ముతున్నారు. ఇక పెద్దసైజ్ పతంగుల ధరలు, దేశవాళీ మాంజా(పోటీలకు వాడే ప్రత్యేక దారం), దారాన్ని చుట్టే చరఖా ధరలూ రెట్టింపయ్యాయి.

జాగ్రత్తలు పాటించాలి

పతంగులను మైదాన ప్రాంతాల్లో మాత్రమే ఎగరవేయాలి. ఒకవేళ భవనాలపై చుట్టూ పిట్టగోడ ఉంటేనే పతంగలను ఎగరవేయడం శ్రేయస్కరం. విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్లు, తీగలపై గాలిపటాలు పడిన సందర్భాల్లో వాటిని దక్కించుకునే ప్రయత్నం చేయకూడదు. చైనా మాంజాకు బదులుగా స్థానికంగా ప్రమాదరహిత రసాయనాలు, ముడివస్తువులతో తయారుచేసిన లోకల్ మాంజాను వినియోగించాలని నిపుణులు సూచిస్తున్నారు.

వీఆర్ఏలకు ఎంప్లాయిూ ఐడీలు

● కసరత్తు ప్రారంభించిన ట్రెజరీశాఖ

● పది రోజుల్లో అందేలా చర్యలు

మెదక్ అర్బన్, జనవరి 5: ప్రభుత్వ శాఖల్లో సర్దుబాటు అయిన వీఆర్ఏల నిరీక్షణ ఫలించింది. ఆరునెలలుగా వేతనాలు అందక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న వారికి ఎంప్లాయిూ ఐడీల జారీకి సర్కార్ బుధవారం ఉత్తర్వులను జారీ చేసింది. ఈ మేరకు గురువారం ట్రెజరీ అధికారులు ఐడీలు, ప్రాన్ నంబర్ల జారీ కసరత్తు ప్రక్రియను ప్రారంభించారు.

జిల్లాలో 617 మంది ఉద్యోగులు

రెవెన్యూ శాఖలో వీఆర్ఏగా పని చేస్తున్న వారిని ఉద్యోగులుగా గుర్తించిన గత బీఆర్ఎస్ సర్కార్ వివిధ శాఖల్లో వారిని సర్దుబాటు చేసింది. విద్యార్హతల ప్రకారం జూనియర్ అసిస్టెంట్లు, రికార్డ్ అసిస్టెంట్లు, అటెండర్లు తదితర పోస్టుల్లో మున్సిపల్, ఇరిగేషన్, పంచాయతీరాజ్, విద్యా, వైద్య, రెవెన్యూ శాఖల్లో సర్దుబాటు చేసింది. ఆరునెలలుగా వారు సేవలందిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 617 మంది ఉద్యోగులు ఉన్నారు. 114 మంది జూనియర్ అసిస్టెంట్లు, 65 మంది రికార్డు అసిస్టెంట్లు, 438 మంది లాస్ట్ గ్రేడ్ సర్వీస్ ఉద్యోగులు ఉన్నారు. అప్పటి కేసీఆర్ ప్రభుత్వం వారికి ఎంప్లాయిూ ఐడీలు కేటాయించకపోవడంతో వేతనాలు అందని పరిస్థితి ఏర్పడింది. తమకు న్యాయం చేయాలని కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుతూ వస్తున్నారు. వీఆర్ఏల దీనస్థితిని గుర్తించిన ప్రభుత్వం సర్దుబాటు అయిన ఉద్యోగులందరికీ ఎంప్లాయిూ ఐడీలను జారీ చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ఉద్యోగుల సమగ్ర సమాచారాన్ని దరఖాస్తుల ద్వారా స్వీకరించిన ట్రెజరీ అధికారులు వాటిని సంబంధిత వెబ్‌సైట్‌లో నమోదు చేస్తున్నారు. పది రోజుల్లోగా ఎంప్లాయిూ ఐడీలను జారీ చేసేలా అధికారులు కసరత్తు చేస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయంపై వీఆర్ఏలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కసరత్తు ప్రారంభించాం

ప్రభుత్వ శాఖల్లో సర్దుబాటు అయిన వీఆర్ఏలకు ఎంప్లాయిూ ఐడీ, ప్రాన్ నంబర్లను జారీ చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ప్రక్రియను ప్రారంభించాం. గురువారం కొంతమందికి ఐడీ కార్డులను జారీ చేశాం. పది రోజుల్లోగా ఉద్యోగులందరికీ అందించేలా చర్యలు తీసుకుంటున్నాం.

-చిన్నసాయిలు, జిల్లా ట్రెజరీ అధికారి, మెదక్



సదస్సులో మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ

నీటిని పొదుపుగా వాడుకోవాలి

● జడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ

చిన్నకోడూరు, జనవరి 5: ప్రాణకోటికి జీవనాధారం నీరు అని, నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని జడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ పేర్కొన్నారు. కేంద్ర భూగర్భ జలబోర్డు ఆధ్వర్యంలో శుక్రవారం చిన్నకోడూరు రైతు వేదికలో భూగర్భ జలాల ఆదా, నీటి యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఆమె హాజరై మాట్లాడారు. గతంలో సిద్దిపేట ప్రాంతం నీరు లేక ఎడారిగా ఉండేదని, ప్రాజెక్టుల నిర్మాణంతో ఈ ప్రాంతం సస్యశ్యామలంగా మారిందన్నారు. అంతకుముందు కేంద్ర భూగర్భ జల బోర్డు రీజినల్ డైరెక్టర్ జి. కృష్ణమూర్తి, సీనియర్ శాస్త్రవేత్తలు సుధీర్‌కుమార్, రాణి వీఆర్, మాధవ్, టీకే మొహంతా, టీజే మధుసూదన్ నీరు సమృద్ధిగా ఉన్నప్పుడు పొదుపు చేయాల్సిన విధానం, వర్షపాతం లేనప్పుడు పొదుపు చేసిన నీటిని ఏవిధంగా వాడుకోవాలో రైతులకు వివరించారు. అనంతరం రైతులతో చర్చా గోష్ఠి నిర్వహించి, పలువురు రైతులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు ఉమేష్ చంద్ర, వాటర్‌షెడ్ ప్రాజెక్టు ఆఫీసర్ నురోద్దీన్, ఎఫ్‌పీవో చైర్మన్ వెంకట్‌రెడ్డి, మాజీ చైర్మన్ అబ్బిరెడ్డి, ఏవో జయంత్ కుమార్, ఏఈవోలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో కౌలు రైతు మృతి



మృతి చెందిన జైపాల్ రెడ్డి

సిద్దిపేటరూరల్, జనవరి 5: సిద్దిపేట రూరల్ మండలం ఇరుకోడు గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో కౌలు రైతు మృతి చెందాడు. సిద్దిపేట రూరల్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.... కరీంనగర్ జిల్లా ఎలుకతుర్తి మండలం దామెర గ్రామానికి చెందిన పైండ్ల జైపాల్ రెడ్డి(55) కొద్ది సంవత్సరాలుగా సిద్దిపేట రూరల్ మండలంలోని బుస్సాపూర్ గ్రామ పరిధిలో వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకొని జీవనం కొనసాగిస్తున్నారు. శుక్రవారం అతడి స్వగ్రామానికి వెళ్లి తిరిగి బైక్‌పై బుస్సాపూర్ గ్రామానికి వస్తుండగా అశోక్‌లీల్యాండ్ వాహనం ఢీ కొట్టింది. దాంతో జైపాల్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిద్దిపేట రూరల్ పోలీసులు తెలిపారు.

సాంఘిక సంక్షేమ హాస్టళ్లను పట్టించుకోరా?

● ఉమ్మడి మండలంలో పదేళ్లలో మూతపడిన ఐదు వసతిగృహాలు ● సౌకర్యాలున్నా శిథిలావస్థకు చేరువైన భవనాలు



మద్దూరులో మూతపడిన బీసీ, ఎస్సీ హస్టళ్లు, (ఇన్‌సెట్‌లో) పని చేయని సీసీ కెమెరా

దూళిమిట్టలో వృథాగా ఎస్సీ హాస్టల్

మద్దూరు, జనవరి 5: వార్డెన్ల నిర్లక్ష్యానికి ఉన్నతాధికారుల పర్యవేక్షణాలోపం తోడవడంతో ఉమ్మడి మద్దూరు మండలంలోని సాంఘిక సంక్షేమ హస్టళ్లు పూర్తిగా మూతపడ్డాయి. రూ. లక్షలు వెచ్చించి ఎన్నో సౌకర్యాలతో నిర్మించిన వసతిగృహాలను ఎవరూ పట్టించుకోకపోవడంతో ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. దీంతో పేదవిద్యార్థులు విద్యకు దూరమవుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వివరాల్లోకి వెళ్తే..

సాంకేతిక సమస్యలతో కరువైన నిఘా

ఉమ్మడి మండలంలోని లద్నూరు, మద్దూరు, దూళిమిట్ట గ్రామాల్లో ఏర్పాటు చేసిన రెండు బీసీ, మూడు ఎస్సీ హాస్టళ్లు ఒకప్పుడు విద్యార్థులతో కళకళలాడేవి. వార్డెన్లు స్థానికంగా ఉండకపోవడం, నిర్వహణకు సంబంధించి ఉన్నతాధికారులు సరిగా పర్యవేక్షించకపోవడంతో సమస్యల ఊబిలో చిక్కుకున్నాయి. విద్యార్థుల సంఖ్యకు, హాజరుకు పొంతన లేని పరిస్థితి నెలకొన్నది. గతంలో పేరుకే రిజిస్టర్‌లో విద్యార్థుల సంఖ్యను నమోదు చేస్తూ ఇన్‌చార్జి వార్డెన్లు హాస్టళ్లను నెట్టుకొచ్చారు. ఈ క్రమంలోనే గత ప్రభుత్వం వ్యవస్థను సరిచేసేందుకు బయోమెట్రిక్ విధానాన్ని అమల్లోకి తెచ్చినా సిగ్నల్ సమస్యలు ఉత్పన్నమయ్యాయి. అనంతరం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినా స్థానికంగా వార్డెన్లు లేక సమస్యలు మరింత పెరిగిపోయాయి. పదోతరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు బోధించే ట్యూటర్లకు గౌరవవేతనాన్ని సైతం కుదించడంతో ట్యూషన్ చెప్పేందుకు వారు సైతం విముఖత చూపించారు. ఈ క్రమంలో స్థానిక, ప్రజాప్రతినిధులు సైతం పట్టింపులేని ధోరణితో వ్యవహరించడంతో హాస్టళ్ల పై పర్యవేక్షణ పూర్తిగా కరువైంది. దీంతో ఎంతోమంది పేద విద్యార్థులు సమస్యలతో సహవాసం చేయలేక, ఇళ్లకే పరిమితమై చదువుకు దూరమయ్యారనే ఆరోపణలూ ఉన్నాయి.

మూతపడిన క్రమం ఇలా..

దాదాపు పదేళ్ల క్రితమే లద్నూరులోని ఎస్సీ, బీసీ హాస్టళ్లు నిర్వహణ కొరవడి మూతపడ్డాయి. అనంతరం సుమారు 8 నెలల క్రితం దూళిమిట్టలోని ఎస్సీ హాస్టల్ మూత పడింది. మద్దూరులోని బీసీ హాస్టల్ దాదాపు ఏడాదిన్నర క్రితం మూతపడగా, 5 నెలల క్రితమే ఎస్సీ హాస్టల్ అదే బాట పట్టింది. దీంతో గత పదేళ్ల వ్యవధిలో ఉమ్మడి మండలంలో 5 సాంఘిక సంక్షేమ హాస్టళ్లు మూతపడి భవనాలు వృథాగా ఉన్నాయి.

దశాబ్ది ఉత్సవాల్లోనూ పట్టించుకోని వైనం

గత ఏడాది తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన విద్యాదినోత్సవం రోజున కూడా అధికారులు హాస్టళ్ల వైపు దృష్టి సారించలేదంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం పట్టించుకొని హాస్టళ్ల పునర్జీవానికి చర్యలు తీసుకొని, పేద విద్యార్థులకు అండగా నిలవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

కార్మికుల కుటుంబాలను ఆదుకోండి



మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న సర్పంచ్

జగదేవ్‌పూర్, జనవరి 5: మండలంలోని తిగుల్ గ్రామానికి చెందిన ముగ్గురు పారిశుధ్య కార్మికులు రెండు నెలల క్రితం బతుకమ్మ చెరువు వద్ద పనులు చేస్తూ ప్రమాదవశాత్తు నీట మునిగి మృతి చెందిన విషయం విదితమే. వారికుటుంబాలను ఆదుకోవాలని కోరుతూ శుక్రవారం గ్రామ సర్పంచ్ భానుప్రకాష్‌రావు మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి వినతి పత్రం అందించారు. జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి బాధిత కుటుంబాలను న్యాయం చేస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు సర్పంచ్ తెలిపారు.



హుస్నాబాద్‌లో ఏజెన్సీ ప్రతినిధులతో కలిసి డీఆర్‌సీ సెంటర్ ప్రదేశాన్ని పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ ఆకుల రజిత

హుస్నాబాద్ అభివృద్ధి ప్రణాళికపై పరిశీలన

హుస్నాబాద్, జనవరి 5 : హుస్నాబాద్ మున్సిపల్ అభివృద్ధిపై ప్రణాళికలు సిద్ధం చేసేందుకు శుక్రవారం హైదరాబాద్‌కు చెందిన ఎన్‌సీపీఈ ఏజెన్సీ ప్రతినిధులు చైర్‌పర్సన్ ఆకుల రజిత, కమిషనర్ రాజశేఖర్‌తో సమావేశమయ్యారు. పట్టణంలోని డీఆర్‌సీ సెంటర్, నేతాజీనగర్‌లోని పార్క్, తదితర ప్రదేశాలను సందర్శించారు. వారి వెంట వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనిత, కౌన్సిలర్ కొంకటి నళినిదేవి, ఏఈ సాయి ప్రణీత్ తదితరులున్నారు.

ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలి: డీబీఎఫ్

మిరుదొడ్డి, జనవరి 5: ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని మహాత్మాజ్యోతి బాపూలే ప్రజాభవన్‌లోని ప్రజావాణిలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల చట్టాన్ని సక్రమంగా అమలు చేయకుండా రెవెన్యూ, పోలీస్ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర, జిల్లా స్థాయిలలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీలను వేసి ప్రతీ మూడు నెలలకోసారి సమీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీబీఎఫ్ నాయకులు తదితరులున్నారు.

మాజీ ఎమ్మెల్యేల కబ్జాలపై పోరాటం : సీపీఎం

చేర్యాల, జనవరి 5 : చేర్యాల పెద్దచెరువు మత్తడి ఆవరణస్థలాన్ని జనగామ మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, దేవాదుల కాలువ స్థలాన్ని చేర్యాల మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి చేసిన కబ్జాలపై సీపీఎం పోరాటం చేస్తుందని సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. ఆయా ప్రదేశాలను శుక్రవారం సీపీఎం నాయకుల బృందం పరిశీలించి నిరసన చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అధికారాన్ని ఆసరా చేసుకుని ఇరువురు కబ్జాలకు పాల్పడ్డారన్నారు. ఆయా స్థలాల పరిరక్షణపై ఐక్యఉద్యమం చేపడతామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సత్తిరెడ్డి, రవీందర్, కృష్ణారెడ్డి, ప్రశాంత్, నాగరాజు, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల బదిలీలు వెంటనే చేపట్టాలి



డైరీని ఆవిష్కరిస్తున్న టీపీటీఎఫ్ సంఘం సభ్యులు

గజ్వేల్, జనవరి 5: రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ బి.రాజులు కోరారు. గజ్వేల్ పట్టణంలోని టీపీటీఎఫ్ కార్యాలయంలో శుక్రవారం టీపీటీఎఫ్ జోన్ కన్వీనర్ నుంచు నరేందర్, కోకన్వీనర్ విద్యాసాగర్‌లతో కలసి టీపీటీఎఫ్ డైరీని ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ మండల బాధ్యుడు తాళ్ల నాగరాజు, సభ్యులు యాదయ్య, శేషాచారీ, అక్కారం సత్తయ్య, కటుకం రాజయ్య, ఒటరిగారి శ్రీనివాస్, దమ్మని మల్లయ్య, వరప్రసాద్, కృష్ణ, భాస్కర్, శ్రీనివాస్, మెట్టయ్య, నర్సింగరావు తదితరులున్నారు.

108 వాహనం ఆకస్మిక తనిఖీ

నారాయణరావుపేట, జనవరి 5: నారాయణరావుపేట మండలం గుర్రాలగొందికి కొత్తగా మంజూరైన 108 వాహనాన్ని జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్దన్ ఈఎంఈ కుమారస్వామితో కలిసి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 108 వాహనంలోని మందులు, రికార్డులను పరిశీలించారు. 108 సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా సూచించారు. వారి వెంట పైలట్ అశోక్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

హుస్నాబాద్‌లో పట్టపగలు రెండిళ్లలో చోరీ

● బంగారు నగలతో పాటు నగదు అపహరణ



సీసీ ఫుటేజీలో నిందితుడు

హుస్నాబాద్, జనవరి 5: పట్టణంలో శుక్రవారం పట్టపగలే దొంగలు తాళం వేసి ఉన్న రెండిళ్లలో చోరీకి పాల్పడ్డారు. బంగారు నగలతో పాటు నగదును దోచుకెళ్లారు. పట్టణంలోని అక్కన్నపేట రోడ్డు నవత ట్రాన్స్‌పోర్టు కాలనీలో నివాసముండే పెద్ది రవీందర్.. ఇంటికి తాళం వేసి ఆటోమొబైల్ షాపుకు వెళ్లాడు. మధ్యాహ్నం ఇంటికి వచ్చి చూడగా తాళం పగులగొట్టి ఉంది. బీరువాలోని పర్సులో ఉన్న ఐదు తులాలకు పైగా బంగారు గొలుసులు, రూ. 60 వేలకు పైగా నగదును దోచుకెళ్లినట్లు గుర్తించారు. వెంటనే బాధితుడు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సీఐ ఎర్రల కిరణ్, ఎస్ఐ తోట మహేశ్ సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. కాలనీలో ఉన్న సీసీ కెమెరాను పరిశీలించి ఓ వ్యక్తిని గుర్తించారు. ఈ ఘటన జరిగిన కొద్దిసేపటికే పట్టణంలోని శాంతినగర్‌లోని కాయిత విశాల్‌రెడ్డి ఇంట్లో అదే రీతిలో చోరీ జరిగింది. దాదాపు రూ. లక్షకు పైగా నగదును దోచుకెళ్లినట్లు పోలీసులు చెప్పారు. ఈ రెండిళ్లకు క్లూస్ టీమ్‌ను రప్పించి దర్యాప్తును ముమ్మరం చేశారు.

పురుగుల మందు తాగి యువకుడి ఆత్మహత్య



మృతి చెందిన మీసాల నరేష్

గజ్వేల్ రూరల్, జనవరి 5, పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని జాలిగామలో చోటుచేసుకున్నది. గ్రామానికి చెందిన రైతు మీసాల నరేష్(30) గురువారం తన వ్యవసాయ భూమిలో పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు గమనించి ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ చనిపోయాడు. నరేష్‌కు కొంత కాలంగా మతిస్థిమితం సరిగా లేదని స్థానికులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు గజ్వేల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

ఆలయంలో చోరీకి పాల్పడిన దొంగల అరెస్ట్

రాయపోల్, జనవరి 5: గోవిందరాజుల గుడి తాళం పగులగొట్టి బంగారం, హుండీలో ఉన్న డబ్బును అపహరించిన దుండగులను పోలీసులు అరెస్టు చేశారు. మండలంలోని ఎల్కల్ గ్రామంలో ఈ నెల 3న దొంగలు గోవిందరాజుల గుడి తాళం పగులగొట్టి చోరీకి పాల్పడిన విషయం తెలిసిందే. ఈ విషయమై కేసు నమోదు చేసుకున్న బేగంపేట పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. టెక్నాలజీ సాయంతో ఎల్కల్ గ్రామానికి చెందిన గుట్టోళ్ల అంజనేయులు, గుట్టోళ్ల కుమార్ అనే ఇద్దరు నిందితులను గుర్తించి అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి మూడు తులాల బంగారు పుస్తెలు స్వాధీనం చేసుకుని, రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ అరుణ్ తెలిపారు.

ప్రభుత్వ, వక్ఫ్ భూములను ఆక్రమిస్తే చర్యలు తప్పవు

గజ్వేల్, జనవరి 5: ప్రభుత్వ, వక్ఫ్ భూములను ఆక్రమిస్తే కఠినచర్యలు తప్పవని గజ్వేల్ ఇన్‌స్పెక్టర్ అవిరెడ్డి జాన్‌రెడ్డి హెచ్చరించారు. గజ్వేల్ పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పట్టణంలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద గల 14గుంటల భూమి సర్వే నెంబర్ 333లో ఉంటే, 332 సర్వేనెంబర్‌లోని పాత రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌తో పట్టణానికి చెందిన కొందరు కాజేసేందుకు యత్నిస్తున్నారని, పట్టణానికి చెందిన మహ్మద్ అబ్దుల్ వహీద్ ఫిర్యాదు చేశాడన్నారు. ఈ మేరకు విచారణ జరుపగా గజ్వేల్ పట్టణానికి చెందిన గంగుమళ్ల శ్రీనివాస్‌రెడ్డి, గుంటుకు రాజు, బి.స్వామిగౌడ్‌లు ప్రభుత్వ(వక్ఫ్) భూమిని కాజేసేందుకు యత్నించినట్లు తేలిందన్నారు. దీంతో కేసు నమోదు చేసినట్లు సీఐ జాన్‌రెడ్డి వెల్లడించారు.

అధికారం పోగానే కేటీఆర్‌కు మతి తప్పింది

● యూత్ కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సర్దార్‌ఖాన్



మాట్లాడుతున్న సర్దార్‌ఖాన్

గజ్వేల్, జనవరి 5: మాజీ మంత్రి కేటీఆర్‌కు అధికారం కోల్పోగానే మతిభ్రమించిందని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సర్దార్‌ఖాన్ విమర్శించారు. గజ్వేల్ పట్టణంలోని ఆయన స్వగృహంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ పదేళ్లపాటు రాచరిక పాలన సాగించిన కేటీఆర్‌కు అధికారం పోగానే మతి తప్పి నెల రోజుల కాంగ్రెస్ పాలనపై పుస్తకం విడుదల చేయడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. పదేళ్ల పాటు ప్రజలు అవకాశం ఇచ్చినా ఒక్క హామీని నెరవేర్చనివారు 30రోజుల కాంగ్రెస్ పాలనపై మాట్లాడడం చూస్తుంటే అధికార వ్యామోహం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకులు తమ పద్ధతి మార్చుకోని పక్షంలో రాబోయే ఎంపీ ఎన్నికల్లో ప్రజలు వారి పార్టీని భూస్థాపితం చేయడం ఖాయమన్నారు. సమావేశంలో కిసాన్‌సెల్ కార్యదర్శి అజ్గర్, యూత్ కాంగ్రెస్ నాయకులు కొడకండ్ల బాలు తదితరులున్నారు.

జాతీయ స్థాయికి మోడల్ స్కూల్ విద్యార్థులు



పీడీ ప్రేమ్‌కుమార్‌తో జాతీయస్థాయికి ఎంపికైన హ్యాండ్‌బాల్ క్రీడాకారులు

మద్దూరు, జనవరి 5: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఎ.ఉదయ్‌కిరణ్, ఎస్.అక్షయ జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు శుక్రవారం ప్రిన్సిపాల్ గుమ్మడి రాజు వెంకన్న తెలిపారు. గతనెల మహబూబ్‌నగర్‌లో జరిగిన రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చడంతో, జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. వారు ఈ నెల 5 నుంచి 9 తేదీల్లో హర్యానాలో జరిగే జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో పాల్గొనున్నట్లు తెలిపారు. విద్యార్థులను ప్రిన్సిపాల్‌తో పాటు పీడీ ప్రేమ్‌కుమార్, జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షకార్యదర్శులు కందుకూరి ఉపేందర్‌గుప్తా, దామెర మల్లేశంతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

హుస్నాబాద్‌లో నూతన ఎక్స్‌ప్రెస్ బస్సు ప్రారంభం

హుస్నాబాద్, జనవరి 5: హుస్నాబాద్ డిపోకు మంజూరైన నూతన ఎక్స్‌ప్రెస్ బస్సును శుక్రవారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య ప్రారంభించారు. హుస్నాబాద్ నుంచి కరీంనగర్ మీదుగా గోదావరిఖని రూట్లో ఈ బస్సు నడుస్తుందని డిపో మేనేజర్ వెంకటేశ్వర్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనిత, టీపీసీసీ మెంబర్ కేడం లింగమూర్తి, కర్ణకంటి మంజులరెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చిత్తారి రవీందర్, కౌన్సిలర్లు చిత్తారి పద్మ, కోమటి స్వర్ణలత, వల్లపు రాజు, సరోజన, ఎండీ హసన్, సీపీఐ నాయకులు గడిపె మల్లేశ్, మహేందర్, తిరుమల్‌రావు పాల్గొన్నారు.

తీగుల్ గ్రామానికి బస్సు సౌకర్యాన్ని కల్పించాలి



గజ్వేల్-ప్రజ్ఞాపూర్ బస్‌డిపోలో మేనేజర్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న డీసీసీ ప్రెసిడెంట్ నర్సారెడ్డి, గ్రామస్థులు

గజ్వేల్, జనవరి 5: జగదేవ్‌పూర్ మండలం తీగుల్ గ్రామానికి బచ్చన్నపేట నుంచి సికింద్రాబాద్, గజ్వేల్ నుంచి భువనగిరికి వెళ్లేలా బస్సు సౌకర్యం కల్పించాలని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, గజ్వేల్ మాజీ శాసనసభ్యుడు తూంకుంట నర్సారెడ్డి కోరారు. గ్రామస్థులతో కలసి ఆయన శుక్రవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్‌లోని బస్‌డిపోలో మేనేజరుకు వినతిపత్రాన్ని అందించగా, అందుకు మేనేజర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. వారితో జగదేవ్‌పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేశిరెడ్డి రవిందర్‌రెడ్డి, ఫాక్స్ మాజీ చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రావణ్‌కుమార్‌రెడ్డి, తీగుల్ గ్రామ ఎంపీటీసీ మంజుల మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్‌రెడ్డి, నర్సింహారెడ్డి, నర్సారెడ్డి, సత్తిరెడ్డి, ఎల్లారెడ్డి, నితీష్‌రెడ్డి, మనోజ్, లోకేష్ తదితరులున్నారు.

నేడు కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి మంత్రి రాక

కోహెడ, జనవరి 5: కోహెడ మండల కేంద్రంలోని లక్ష్మీ గార్డెన్‌లో శనివారం మధ్యాహ్నం ఒంటి గంటకు కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య తెలిపారు. సమావేశానికి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరవుతున్నారని పేర్కొన్నారు.

ముస్లిం కులసంఘం అధ్యక్షుడిగా ముకీం

చేర్యాల, జనవరి 5: చేర్యాల పట్టణ ముస్లిం కులసంఘం కార్యవర్గ ఎన్నిక శుక్రవారం స్థానిక మసీదులో జరిగింది. అధ్యక్షుడుగా ఎంఏ ముకీం, ఉపాధ్యక్షుడుగా ఎండీ ఇజాజ్ అహ్మద్, కార్యదర్శిగా మొహమ్మద్ రఫీక్ అహ్మద్ ఎన్నికైనట్లు నిర్వాహకులు తెలిపారు.

భారత్ సంకల్ప్ యాత్ర

గజ్వేల్ రూరల్, జనవరి 5, గజ్వేల్ మండలం పిడిచెడ్ గ్రామంలో భారత్ సంకల్ప్ యాత్రను శుక్రవారం రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు ధరం గురువారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామ స్థాయిలో కేంద్రం ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించేందుకే ఈ యాత్ర చేపటినట్లు తెలిపారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

బెజ్జంకి, జనవరి 5 : మండలంలోని బేగంపేట గ్రామానికి చెందిన బెజ్జంకి మాజీ ఎంపీపీ గుండా ఎల్లారెడ్డి, లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన పల్లె సుశీల ఇటీవల మృతిచెందారు. వారి కుటుంబ సభ్యులను శుక్రవారం మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు. ఆయన వెంట సర్పంచులు సంజీవరెడ్డి, తిరుపతి రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

యువత ఆటల్లో ప్రావీణ్యం సంపాదించాలి

కొండపాక, జనవరి 5: యువత ఆటలపై దృష్టి సారించి ప్రావీణ్యం సంపాదించాలని పీసీఎస్ డైరెక్టర్ సురేందర్ రావు అన్నారు. మండలంలోని వెలికట్ట గ్రామ యువకులకు శుక్రవారం క్రీడా సామగ్రి, దుస్తులను అందజేశారు.

ఉచితంగా డ్రైవింగ్ లైసెన్సుల పంపిణీ

కొండపాక, జనవరి 5: కుకునూరుపల్లి మండలం లకుడారం, మాత్ పల్లి గ్రామాలకు చెందిన 13 మందికి డ్రైవింగ్ లైసెన్సులను ఎంపీటీసీల ఫోరం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ దేవీ రవీందర్ శుక్రవారం అందజేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డిల సహకారంతో యువత కోసం ఉచిత లైసెన్స్‌ల కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ఇందులో భాగంగా శుక్రవారం 13 మందికి లైసెన్స్ పత్రాలను అందజేశారు.

సమాధుల ప్రాంతాన్ని శుభ్రపరచాలి

సిద్దిపేట టౌన్, జనవరి 5: ముస్లిం సమాధుల ప్రాంతాన్ని (ఖబరస్థాన్) శుభ్రపరచాలని కోరుతూ శుక్రవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సంపత్‌కుమార్‌కు కాంగ్రెస్ మైనార్టీ నాయకుల వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మైనార్టీ రాష్ట్ర వైస్ చైర్మన్ కలీమొద్దీన్, మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి అర్షద్, ఎన్ఎస్ యూఐ జిల్లా అధ్యక్షుడు అజ్మత్ పాల్గొన్నారు.

గ్రామాల్లో అయోధ్య రాములోరి అక్షింతల పంపిణీ



సిద్దిపేట అర్బన్: ఎన్సాన్‌పల్లిలో అక్షింతల పంపిణీ, బెజ్జంకి: గాగిల్లాపూర్‌లో అక్షింతల కలశాల ఊరేగింపు

సిద్దిపేట అర్బన్, జనవరి 5: అయోధ్య నుంచి వచ్చిన శ్రీరాములోరి అక్షింతలను శుక్రవారం సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్‌పల్లి, పొన్నాల, గాంధీనగర్, బట్టి రామన పల్లి గ్రామాల్లో ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు గ్రామాల్లో ఉన్న హనుమాన్ ఆలయాల వద్ద నుంచి ఊరేగింపుగా వెళ్లి ఇంటింటికీ అక్షింతలను పంపిణీ చేశారు. కీర్తనలు, భక్తి పాటలు, సంప్రదాయ నృత్యాలతో ఊరేగింపులు కొనసాగాయి. కార్యక్రమంలో సర్పంచ్ రవీందర్ గౌడ్, తన్నీరు రేణుక శ్రీనివాస్, ఎంపీటీసీ స్రవంతి ప్రశాంత్, నాయకులు కృష్ణమూర్తి, సంపత్ యాదవ్ గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

● **బెజ్జంకి:** అయోధ్య శ్రీరాముని అక్షింతల కలశాలు మండలంలోని గాగిల్లాపూర్ గ్రామానికి శుక్రవారం చేరుకున్నాయి. ఈ సందర్భంగా అక్షింతల కలశాలను భక్తులు శ్రీరామ నామ సంకీర్తన చేస్తూ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో అయోధ్య అక్షింతలకు పూజలు నిర్వహించారు. గ్రామంలోని ప్రతీ కుటుంబానికి అయోధ్య రాముని అక్షింతలను అందించనున్నట్లు భక్తమండలి కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, ఎంపీటీసీ మల్లేశం గౌడ్,ఆలయ పూజారి కాచం వెంకటేశం, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, వీవోఏ మంజుల, వార్డు సభ్యురాలు పద్మ, తిరుపతి రెడ్డి, భారతి, బాలయ్య, భక్తులు పాల్గొన్నారు.

గజ్వేల్ రూరల్: గజ్వేల్ శ్రీ రామకోటి భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షుడు రామకోటి రామరాజు ధార్మిక సంస్థకు శుక్రవారం గజ్వేల్ రామాలయంలో అయోధ్య ట్రస్టు జిల్లా అధ్యక్షుడు, సామాజిక సమరత రాష్ట్ర అధ్యక్షుడు నరేష్ బాబు అయోధ్య అక్షింతలను అందించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసు, మఠం శివకుమార్, ఆలయ సేవకులు ఉప్పల మధు, కనకచారి, పెండ్యాల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మహత్య చేసుకున్న చంద్రం కుటుంబానికి చేయూత



ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్లను అందజేస్తున్న సర్పంచ్ భిక్షపతి

చేర్యాల, జనవరి 5 : ఆర్థిక ఇబ్బందులు తాళలేక మండలంలోని వీరన్నపేట గ్రామానికి చెందిన బింగి చంద్రం కొద్ది రోజులక్రితం బలవన్మరణానికి పాల్పడగా, మృతుడి కుటుంబానికి పలువురు ఆర్థిక సహాయం అందజేశారు. హైదరాబాదు శేరిలింగంపల్లి మండల కురుమసంఘం, పాపిరెడ్డి కాలనీ కురుమ సంఘం రూ.1.20లక్షలు, వీరన్నపేట సర్పంచు కొండపాక భిక్షపతి సహా గ్రామస్థులు అందించిన రూ.1.10 లక్షలు, హైదరాబాద్ పోలీస్ లేన్ మిత్రులు రూ.50వేలు, మృతుడి చిన్ననాటి మిత్రులు రూ.40వేలు చొప్పున ఆర్థికసహాయం అందించారు. మొత్తం నగదును ఎస్‌బీఐ బ్యాంకులో మృతుడి ఇరువురి కూతుళ్ల పేరిట ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. ఈ మేరకు డిపాజిట్ బాండ్లను సర్పంచు కొండపాక భిక్షపతి, ఎంపీటీసీ శివశంకర్ తదితరులు శుక్రవారం మృతుడి కుటుంబసభ్యులకు అప్పగించారు.

పదవుల నియామకాల్లో మాదిగలకు తగిన ప్రాధాన్యమివ్వాలి



గజ్వేల్-ప్రజ్ఞాపూర్‌లో విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నరేశ్

గజ్వేల్, జనవరి 5: తెలంగాణ రాష్ట్ర సాధనకు సర్వస్వం ధారపోసిన మాదిగ జాతి పదేళ్లుగా కేసీఆర్ పాలనలో అన్ని రంగాల్లో అణగారిపోయిందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద నరేశ్ పేర్కొన్నారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఓ రెస్టారెంట్‌లో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ముండ్రాతి కృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమం సమయంలో మాదిగల శ్రమను, త్యాగాలను ఉపయోగించుకున్న కేసీఆర్, రాష్ట్రం ఏర్పడిన తర్వాత మాదిగలను అన్ని రంగాల్లో అణిచివేసి, అవమానించారన్నారు. టీఎస్‌పీఎస్సీ, ఉన్నతి విద్యామండలి, వీసీల నియామకం, రిజిష్ట్రార్ల నియమకాల్లో, ప్రవేశ పరీక్షల సెట్స్ కన్వీనర్లలో మాదిగలకు ఒక్క అవకాశం కూడా గత ప్రభుత్వం ఇవ్వలేదన్నారు. అందుకే మాదిగలు బీఆర్ఎస్, కేసీఆర్‌ను శత్రువుగా భావించి ఓడించారన్నారు. ప్రస్తుతం అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం తన పాలనలో అన్ని రంగాల పదవుల నియమకాల్లో జనాభా శాతానికి తగినట్టుగా అత్యంత ప్రాతినిధ్యం కల్పించి, మాదిగలకు న్యాయం చేయాలన్నారు. మాదిగలకు తగిన ప్రాతినిధ్యం ఇవ్వని పక్షంలో ఉద్యమబాట పట్టడానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. వారితో ఎంఎస్‌పీ నాయకులు మైస రాములు, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బొమ్మని మహేశ్, జిల్లా ప్రచార కార్యదర్శి మినుకుల కరుణాకర్, నాయకులు పొట్ట కరుణాకర్, రాజు, ఆదిత్య తదితరులున్నారు.

ప్రజాపాలనలో దరఖాస్తుల స్వీకరణను పరిశీలించిన అధికారులు

● హుస్నాబాద్‌లో డాటా ఎంట్రీ ప్రారంభం



చిన్నకోడూరు:ఇబ్రహీంనగర్‌లో దరఖాస్తును పరిశీలిస్తున్న సిద్దిపేట ఆర్డీవో రమేష్ బాబు

చిన్నకోడూరు, జనవరి 5:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం శుక్రవారం మండలంలోని ఇబ్రహీంనగర్ గ్రామంలో కొనసాగింది. అధికారులు గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ప్రజాపాలన సదస్సు నిర్వహించి, ఆరు గ్యారంటీల దరఖాస్తులను స్వీకరించారు. సిద్దిపేట ఆర్డీవో రమేష్ బాబు గ్రామాన్ని సందర్శించి దరఖాస్తుల స్వీకరణ కౌంటర్‌లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, సర్పంచ్ సుభాష్, కాంగ్రెస్ నాయకులు అజ్జు యాదవ్,బాల్‌రాజ్, రాజేష్, శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

హుస్నాబాద్‌లో

హుస్నాబాద్, జనవరి 5 : హుస్నాబాద్ పట్టణంలో జరిగిన ప్రజా పాలన అభయ హస్తం వార్డు సభల్లో శుక్రవారం 424 దరఖాస్తులు వచ్చాయి. పట్టణంలోని 20 వార్డుల్లో ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించగా ఇప్పటి వరకు మొత్తం 6386 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్‌తో పాటు ఆయా వార్డుల కౌన్సిలర్లు ఉన్నారు. కాగా హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం నుంచి ప్రజాపాలన దరఖాస్తుల డాటా ఎంట్రీ ప్రక్రియను ప్రారంభించారు. 13 మంది డాటా ఎంట్రీ ఆపరేటర్లకు జిల్లా కేంద్రంలో శిక్షణ ఇచ్చిన అనంతరం ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టారు. శనివారం వరకు ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ గడువు ముగియనుండటంతో వచ్చిన దరఖాస్తులను 16వ తేదీలోగా డాటా ఎంట్రీ పూర్తి చేయాల్సి ఉంటుంది.

అక్కన్నపేట మండలంలో..

అక్కన్నపేట, జనవరి 5: మండలంలోని మైసమ్మవాగు తండా, కుందనవానిపల్లి, మల్‌చెర్వుతండా, రేగొండ గ్రామాల్లో శుక్రవారం ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. గ్రామాల్లో ప్రజలు దరఖాస్తులను పూర్తి చేసి అధికారులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మాలోతు లక్ష్మి, తహసీల్దార్ సంజీవ్‌కుమార్, ఎంపీడీవో కొప్పుల సత్యపాల్ రెడ్డి, సర్పంచ్‌లు అన్నాడి దినేష్‌రెడ్డి, మూల నిర్మల, సందెబోయిన లావణ్య, తదితరులు ఉన్నారు.